క్లుప్తంగా

టీపీపీఎస్ఎస్‌సీని కలిసిన పాడి రైతులు



జనగామ: తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమైక్య చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డిని గురువారం జిల్లా పాల ఉత్పత్తిదారుల అధ్య క్షుడు కాసారం ధర్మారెడ్డి, ఉపాధ్యక్షుడు దామెర నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసిన సన్మానించారు. జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి రుణాలతో పాటు సేకరణకు సం బంధించి మరిన్ని వసతులు పెంచి, పలు అభి వృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. జనగామ పాల శీత లీకరణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఎస్.గోపాల్ సింగ్, మేనేజర్లు హరి కృష్ణ, నరేష్, లింగారెడ్డి, సూపర్ వైజర్ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ప్రమాదవశాత్తు గాయపడి కోలుకుని జన గామకు వచ్చిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి జైన రమేశ్, 27వ వార్డు సభ్యులు చింతల లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రాజు, వెంకటేశ్వర్లు, బత్తోజు వీరాచారి, పెద్ది సత్యనారాయణ చారి, ప్రవీణ్, వంశీ తదితరులు కలిసి సత్కరించారు.

'యూరియా కోసం ఆందోళన చెందొద్దు'

కొడకండ్ల: రెండు రోజుల్లో 37 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుందని, రైతులు ఆం దోళన చెందవద్దని మండల కాంగ్రెస్ అధ్య క్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. గురు వారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం అదనంగా 40 టన్నుల యూరియాను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంజూరు చేయించిం దన్నారు. పట్టణ అధ్యక్షుడు మసురం రవింద ర్, ఉపేందర్, భిక్షపతి, నాగరాజు, రమేష్, మధుసూధన్, శ్రీవర్ధ, యాకయ్య, మనోహర్, శ్రీనివాస్, శివరాములు పాల్గొన్నారు.

'అక్రమాలకు పాల్పడితే చర్యలు'

దేవరుప్పుల: అక్రమార్జన కోసం పక్కదారు లకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం రాత్రి మండలం లోని ధర్మాపురం రెవెన్యూ పరిధి పడమటితం డాలో గుగులోత్ సాక్రి ఇంట్లో గుడుంబా తయారు చేసే 20 లీటర్ల పానకం స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. అలాగే పొట్టిగు ట్టతండా గ్రామానికి చెందిన నునావత్ శ్రీను ఇసుక అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్ పట్టు కుని సీజ్ చేశారు. ఇరువురిపై చట్టపరమైన చర్యల కోసం కేసు నమోదు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు యాకేష్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



దేవరుప్పుల: ఓ వైపు యూరియా కొరత నేప థ్యంలో ఎరువుల దుకాణదారులపై విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో అందుకు భిన్నం గా బస్తాల కోసం వచ్చిన రైతులకు ఓ ఆగ్రోస్ నిర్వాహకుడు అన్నదానం చేసి మానవతాధృ క్పతం చాటుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని సూర్యాపేట రహదారిలో లయన్స్ భవన్ పక్కన ఉన్న ఆగ్రోస్ ఎరువుల దుకాణం వద్ద ఉదయం నుంచే యూరియా బస్తాల కోసం బారులుదీరారు. రైతుల గోస చూస్తున్న ఆగ్రోస్ నిర్వాహకుడు ఎల్లబోయిన గిరియాదవ్ మధ్యాహ్నం దాటితే కానీ లారీ రాదన్న సమా చారంతో వేచి ఉన్న రైతులకు అన్నం తెప్పించి పెట్టడం గమనార్హం.

శ్రీహరిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రజల కష్టంతో పనిలేదని, ఆయనకు కావాల్సింది పదవులు, బిడ్డ భవిష్యత్ మాత్ర మేనని, నియోజకవర్గ ప్రజలు కడియంను నమ్మే పరిస్థితి లేదని, రానున్న రోజుల్లో కడి యంకు శాశ్వత రాజకీయ సమాధి తప్పదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడియంపై ఫైర్ అయ్యారు. కడియం శ్రీహరి గత 20 ఏళ్లుగా నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి పనులు చేయలేదన్నారు. కడియం నియోజకవర్గానికి చేసింది శూన్యమని, గ్లోబల్ ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతన్నారన్నారు. సమావే శంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీటీకి నోచుకోని రోడ్లు

● నిధులు మంజూరైనా పనులు జరగని పరిస్థితి
● పట్టించుకోని పాలకులు

తరిగొప్పుల: బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మం జూరై ఏడాది కాలం గడుస్తున్న రోడ్డు నిర్మాణాని పట్టిన గ్రహణం మాత్రం వీడడం లేదు. మండలం లోని రెండు గిరిజన తండాలకు మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు గత ఏడాది నవంబర్‌లో నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాటి నుంచి నేటి వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులు ఒక్క అడుగు ముందుకు పడకపో వడంతో ఆ తండాల ప్రజలు తీవ్ర అసంతృప్తికి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అంకుషాపూర్ గ్రామం నుంచి దేశ్యాతండా, బీల్యాతండాలకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వీటిలో అంకుషాపూర్–దేశ్యా తండాకు 1.5 కిలో మీటర్లకు రూ.127.50 లక్షలు, అంకుషాపూర్–బీల్యాతండా వరకు 3 కిలో మీటర్లకు నిధులు మంజూరు చేస్తున్నట్లు పం చాయతీ రాజ్‌శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో



గుంతలమయంగా మారిన దేశ్యాతండా రోడ్డు



బురదమయంగా మారిన బీల్యాతండా రోడ్డు

తమ ఊళ్లకు మహర్దశ పడుతుందని ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు ఏడాది గడచిన బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో ఇప్పుడు నిరాశతో ఉన్నారు. చిన్న చినుకు పడినా రోడ్డు బుర దమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందు లకు గురవుతున్నామని ఇప్పటికైనా పాలకులు చొర వతీసుకొని బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేప ట్టాలని ఆయా తండా ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల హామీని నెరవేర్చాలి

జనగామ రూరల్: సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సం దర్భంగా పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని జూబ్లీ గార్డెన్‌లో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దం సోమరాజు అధ్యక్షతన ప్రజా సం ఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం అక్కడి సీఎం చంద్రబాబు నాయుడు దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచి ఇస్తుంటే తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి ఇవ్వడం లేదన్నారు. పింఛన్లు పెం చాలని ఈ నెల 8వ తేదీన తలపెట్టిన చేయూత పిం



మాట్లాడుతున్న బోడ సునీల్

ఛన్‌దారులు మహాధర్నాకు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సండెన రవీందర్, ప్రధాన కార్యదర్శి గద్దం సందీప్, జెరిపో తుల సుధాకర్, నలిమేల నాగరాజు బొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి



బచ్చన్నపేట: గ్రామాల్లో లబ్ధిదారులు చేపట్టిన ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ మమతాభాయ్ అన్నారు. గురువారం ఆలింపూర్ గ్రామంలో ఎంపీడీఓ పర్యటించి పారిశు ద్ధ్య పనులను, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను, వన నర్సరీ, పలు అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడారు. ఇంటి నిర్మాణ దశలను బట్టి బిల్లు లను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఆమె వెంట ఎంపీఓ వెంక టమల్లికార్జున్, జీపీ కార్యదర్శి రేవతి ఉన్నారు.

సన్మానం

మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ మమ తాబాయ్‌ని బీజేపీ నాయకులు మర్యాద పూర్వకం గా కలిసి సన్మానించారు. బంగారు మహేష్, కూరెళ్ల వెంకట్‌రెడ్డి, దొంతుల చెంద్రమౌళి, పెండెం నాగేష్, జలేందర్ తదితరులు ఉన్నారు.

అన్నదాతలకు తప్పని యూరియా తిప్పలు

స్టేషన్‌ఘన్‌పూర్: మండల పరిధిలో రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. కేవలం ఒక్క యూరియా బస్తా కోసం రైతులు గంటల తర బడి లైన్లలో బారులు తీరి నిలబడి అష్టకష్టాలు పడు తున్నారు. స్థానిక బస్టాండ్ సమీపాన ఉన్న ఆగ్రోస్ సెంటర్ వద్దకు 222 బస్తాల యూరియా స్టాక్ రాగా గురువారం పంపిణీ చేశారు. అదేవిధంగా తాటికొం డకు 222 బస్తాలు స్టాక్ రాగా పంపిణీ చేశారు. రైతు లు సెంటర్లకు అధిక సంఖ్యలో రాగా పోలీసు బం దోబస్తు మధ్య యూరియా బస్తాల పంపిణీ చేప ట్టారు. కాగా యూరియా బస్తాలు అందని రైతులు నిరాశగా వెనుదిరిగారు.

పక్కదారి పడుతున్న యూరియా బస్తాలు

ఒకవైపు యూరియా బస్తాల కోసం రైతులు అరిగోస పడుతుండగా మరోవైపు బస్తాలు పక్క దారిపడుతున్నాయి. స్థానిక ఆగ్రోస్ సెంటర్ నుంచి



ఘన్‌పూర్ ఆగ్రోస్ సెంటర్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

20 బస్తాలను రైతులకు పంపిణీ చేయకుండా హమాలీలచే పక్కన వేయించారు. కాగా క్యూలైన్లలో నిల్చుని యూరియా దొరకని రైతులు విషయం తెలుసుకుని ఆగ్రోస్ సెంటర్ నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. విషయం తెలుసుకున్న ఏఓ చంద్రన్‌కుమార్ ఆదేశాల మేరకు సదరు బస్తాలను రైతులకు పంపిణీ చేశారు.

'లంబాడీలను ఎస్టీలనుంచి తొలగించే కుట్ర'



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

కొడకండ్ల: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొల గించేందు కోసం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ బాబురావు కుట్ర పన్ను తున్నారని లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్, భూక్య శ్రీనునాయక్, మహేష్‌నాయక్‌లు ఆరోపించారు. గురువారం మం డలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఈ కుట్రను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. వీరే ష్‌నాయక్, వెంకట్, సురేష్, నాగరాజు, మహేష్, సాయికుమార్, కిషన్, శ్రీను, ధర్మనాయక్, యాకూబ్, తుకారాం, ఉపేందర్ పాల్గొన్నారు.

సోయం, తెల్లంలను కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

జనగామ రూరల్: గిరిజనులు వలసవాదులు కాదు మూలవాసులు అని, గిరిజన తెగల మధ్య విద్వే షాలను రెచ్చగొడుతున్న సోయం బాబురావు, తెల్లం వెంకట్రావులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహి ష్కరించాలని బంజారా నాయకుడు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బం జారాల రౌండ్ టేబుల్ సమావేశం వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భూక్యా వాసు నాయక్, నరేష్ ,భూక్యా చందు కొర్ర కాలురాం, భూక్యా కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గణపయ్యకు ప్రత్యేక పూజలు



జనగామ: శ్రీనగర్ కాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో పూజలో ఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, తదితరులు



జనగామ 18వ వార్డులో 106 రకాల నైవేద్యం

జిల్లా వ్యాప్తంగా మండపాల్లో ప్రతిష్ఠించిన గణపతి విగ్ర హాలకు భక్తులు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం పలు మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం, కుంకుమార్చ లు చేశారు. పలువురు అధికారులు, ప్రముఖులు వినాయ కుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. పాలకుర్తి మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా లో గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో 516 రకాల పిండి వంటలు, స్వీట్లతో గణపయయ్యకు మహా నైవేద్యం సమర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకుర్తి టౌన్: భక్తులు సమర్పించిన 516 రకాల పిండి వంటలు, స్వీట్లు

గంగమ్మ ఒడిలోకి గౌరీ తనయుడు

● ఘన్‌పూర్‌లో ఘనంగా విఘ్నేశ్వర నిమజ్జనాలు
● శివునిపల్లి గణపతి లడ్డూ రూ.1.51 లక్షలు

స్టేషన్‌ఘన్‌పూర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముగిం పు సందర్భంగా విఘ్నేశ్వర నిమజ్జనం కార్యక్రమా లను డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహిం చారు. నవరాత్రి ఉత్సవాల్లో చివరిరోజు కావడంతో గణనాథుడి మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వ ర్యంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం గణనాథుల విగ్రహాలను ట్రాక్టర్లు తదితర వాహనాల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక పుట్టలమ్మ కుంట చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. శివునిపల్లి బరోడా బ్యాంక్ వద్ద గణపతి లడ్డు వేలం పాటలో రూ.1.51లక్షలకు



వేలంలో లడ్డూ దక్కించుకున్న భక్తులు

అరిసెల రవి సొంతం చేసుకున్నారు. కాగా రిజర్వా యర్ వద్ద నిమజ్జనాలు ప్రశాంతంగా జరిగేలా ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ జి.వేణు ఆధ్వర్యంలో పోలీసు లు బందోబస్తు చేపట్టారు. వివిధ శాఖల అధికారు లు, సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

క్లస్టర్ల వారీగా యూరియా పంపిణీ

తరిగొప్పుల: మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ షాపుల ముందు యూరియా కోసం గంటల తర బడి రైతులు పడిగాపులు కాస్తున్న నేపథ్యంలో వ్యవ సాయశాఖ చర్యలు చేపట్టింది. క్లస్టర్ల వారీగా గ్రామాలను విభజింజి ఒక్కో క్లస్టర్‌కు ఒక ఎరువుల కేంద్రాన్ని కేటాయించింది. ఆయా గ్రామాల రైతు లకు సంబంధిత ఫర్టిలైజర్ షాపులోనే యూరియా బస్తాలు కొనుగోలు చేసే విధంగా ప్రణాళికను తయారు చేశారు. మండలంలో 15 గ్రామాలు ఉండ గా నాలుగు క్లస్టర్లుగా విభజించారు. ఆగ్రోస్ రైతు సేవాకేంద్రం–1లో బొంతగట్టునాగారం, బొత్తలప ర్రె,జాలుబాయితండా, భోజ్యాతండా, ఆగ్రో స్–2లో అబ్దుల్‌నాగారం, సర్వాపూర్, తరిగొప్పుల, మరియాపురం, ఓడీసీఎమ్మెస్ కేంద్రంలో అంకు షాపూర్, కొత్తతండా, వాచ్యాతండా, అక్కరాజుపల్లి, హకా కేంద్రంలో సోలిపూర్, పోతారం, మాన్సింగ్ తండా గ్రామాలకు చెం దిన రైతులకు మాత్రమే యూరియా బస్తాలు పం పిణీ చేయడం జరుగుతుం దని వ్యవసాయశాఖ అధికారి మనోహిత్ విక్ర మరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల వారీగా



మనోహిత్ విక్రమరావు, ఏఓ

కేటాయించిన ఫర్టిలైజర్ షాపులోనే ఆయా గ్రామాల రైతులు యూరియా బస్తాలు కొనుగోలు చేయాలని సూచించారు. నేడు(శుక్రవారం)ఆగ్రోస్–1, ఓడీ సీఎంఎస్ షాపులో మాత్రమే యూరియా బస్తాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఆయా షాపుల పరిధిలోని రైతులు మాత్రమే యూరియా కొను గోలు చేయాలని సూచించారు.

కొనసాగుతున్న వారోత్సవాలు

జఫర్‌గఢ్: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు కొనసాగుతున్నాయి. గురు వారం మండలంలోని కూనూర్ గ్రామంలో వారోత్సవాల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యక ర్తలు, ప్రజానాట్యమండలి కళాకారుల డప్పుచ ప్పుళ్లు, ఆట పాటలతో అమరుల త్యాగాలను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ కార్యదర్శి శాగ యాదగిరి పార్టీ జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన పోరాట యోధులను అవమానపర్చే విధంగా



సాయుధ పోరాట యోధుల కుటుంబసభ్యులను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

బీజేపీ, మతోన్మాద శక్తుల కుట్రలను ఎండగట్టాల న్నారు. అనంతరం పోరాటయోధుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. రాపర్తి సోమయ్య, ఎండీ షబానా, గుండెబోయిన రాజు, కాట సుధాకర్, ముక్కెర గంగరాజు పాల్గొన్నారు.

ఘనంగా టీఎల్‌ఎం మేళా

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ప్రాథ మిక పాఠశాలలో గురువారం మండల స్థాయి టీఎల్‌ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) మేళాను ఎంఈఓ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయిలో తెలుగు, ఇంగ్లిష్, గణితం, పరిసరాల విజ్ఞానంలో 200 రకాల బోధనాభ్యసన ఉపకరణాలను ప్రద ర్శించారు. 22 ప్రాథమిక పాఠశాలల నుంచి 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇందులో 10



బోధనాభ్యసన ఉపకరణాలతో ఉపాధ్యాయులు

మంది ఉపాధ్యాయులు మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయిలో జరిగే టీఎల్‌ఎం మేళాలో పాల్గొనున్నట్లు ఎంఈఓ విష్ణుమూర్తి తెలిపారు.

పాఠశాలల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించి తమలోని ప్రతిభను కనబరిచారు. అనంతరం ఉపాధ్యాయు లను ఘనంగా సన్మానించారు.



దేవరుప్పుల: బాలయేసు హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఫాదర్ దిలీప్ కుమార్



నర్మెట: మాన్సింగ్ తండా పాఠశాలలో..



జనగామ: సెయింట్ పాల్స్‌లో టీచర్‌ను సత్కరిస్తున్న హెచ్‌ఎం మరియజోసఫ్ తదితరులు



చిల్పూరు ప్రాథమిక పాఠశాలలో..



కొండాపూర్‌తండాలో..

భక్తులకు ఇబ్బందులు కలగొద్దు

పాలకుర్తి టౌన్: వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతం గా జరుపుకోవాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ పోలీసు అధికారులకు సూచించారు. గురువారం సాయం త్రం మండల కేంద్రంలోని వినాయకులను నిమ జ్జనం చేసే ప్రాంతాన్ని డీసీపీ రాజమహేంద్ర నాయక్ సందర్శించిన పరిశీలించారు. సీఐ జానకి రామ్‌రెడ్డి, ఎస్సై పవన్‌కుమార్ పాల్గొన్నారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు తీసుకోవాలి

రఘునాథపల్లి: వినాయక నిమజ్జనాల్లో నిర్వాహకు లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయం లో ఆయన మాట్లాడారు. లింగాలఘణపురం, చిల్పూరు, రఘునాథపల్లి మండలాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పటిష్ట బందోబ స్తు ఏర్పాటు చేశామని, ప్రజలు ప్రశాంతంగా ఉత్స వాలు జరుపుకోవాలన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి

బచ్చన్నపేట: వినాయక నిమజ్జనాలను ప్రశాంతం గా జరుపుకోవాలని ఎస్సై ఎస్‌కే అబ్దుల్ హమీద్ అన్నారు. గురువారం పలు గ్రామాల్లోని చెరువు లను ఆయన పరిశీలించారు. చెరువులోకి వెళ్లకుండా బయటనే విగ్రహాలను వేయాలని, ఈత రాని వారు, చిన్నపిల్లలు చెరువులకు దూరంగా ఉండా లని సూచించారు. కానిస్టేబుళ్లు ఉన్నారు.

ఉద్యోగికి విరమణ తప్పదు

కొడకండ్ల: ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్ప దని సీడీపీఓ సత్యవతి అన్నారు. గురువారం మండ లకేంద్రంలోని 1వ సెంటర్‌లో 27 ఏళ్ల పాటు హెల్పర్‌గా సేవలందించి ఉద్యోగ విరమణ పొం దిన యాదమ్మ సేవలను ఆమె కొనియాడి ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం ప్రభాకర్, సూపరువైజర్లు సరళ, ఝాన్సీ, నవీన్‌నాయుడు, సోమన్న, కవిత, వెంకన్న, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

తరిగొప్పుల: మండలకేంద్రానికి చెందిన పొన్నాల భాస్కర్(39) ఇటీవల అనారోగ్యంతో మృతిచెం దాడు. కాగా, ముదిరాజ్ కుల సంఘం సభ్యులు బాధిత కుటుంబసభ్యులను గురువారం పరామ ర్శించి కుల సంఘం తరపున రూ.5 వేల సాయం అందజేశారు. కుల సంఘం నాయకులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలి

జనగామ రూరల్: పట్టణంలోని ధర్మకంచలో ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే


సంక్షిప్త సమాచారం

పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాదిగ కుల సంఘం నాయకు లు గురువారం వినతిపత్రం అందజేశారు. పట్టణం లో గతంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌కు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

బడుగుల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

నర్మెట: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. వెల్దండకు చెందిన నిమ్మ లక్ష్మారెడ్డి అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందగా రూ. 60 వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కును పార్టీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణతో కలసి లబ్ధిదారునికి అందజేశారు. బైరగోని అంజయ్య, చెవుల పరశురాములు, బైరగోని సురేందర్, అం గోతు రవి, ప్రజ్ఞాపురం శ్రీధర్ పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ



పాలకుర్తి: మండలంలోని చెన్నూరులో బాల్య వివాహాల నిర్మూలనపై స్కోప్ సంస్థ ప్రతినిధి దూసరి తరుణ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహం నిర్వహిస్తున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నంబర్ 1098, 100 స్కోప్ సంస్థకు తెలియజేయాలన్నారు. హెచ్ ఎం వీపీ చారి తదితరులు పాల్గొన్నారు.

స్వాతికి పురస్కారం

దేవరుప్పుల: ఉన్నత చదువు చదివినా ఆశించిన ఉద్యోగం రాకపోవడంతో ఓ మహిళ నిరాశ చెంద కుండా ఉపాధి కల్పనే ధ్యేయంగా ఎంచుకుని కోర్సు లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పురస్కారం సాధిం చింది. మండలంలోని ధర్మాపురంకు చెందిన రుద్రోజు స్వాతి బీఎడ్ చదివినప్పటికీ సరైన ఉద్యో గాలు లేని క్రమంలో ప్రత్యామ్నాయం లక్ష్యంగా హైదరాబాద్‌లో బ్యూటీషియన్ కోర్సు పూర్తి చేసిం ది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో గురువారం పవర్ ఆఫ్ ఇండియన్ బ్యూటీ అసోసియేషన్, హోళ్‌ఫైర్ సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన బ్యూటీషియన్ కాంటెస్ట్‌లో స్వాతి మహా నంది అవార్డు సాధించారు.

పేకాట రాయుళ్లపై కేసు నమోదు

రఘునాథపల్లి: గోవర్ధనగిరి శివారులోని వ్యవసాయ కొట్టం వద్ద పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి చేశారు. ఎస్సై దూదిమెట్ల నరేష్ కథనం ప్రకారం.. పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం గ్రామ శివారులోని వ్యవసాయ కొట్టం వద్దకు చేరుకోగా పేకాట ఆడు తున్న ఐదుగురు పారిపోతుండగా రవి, వనమాల శ్రీధర్, కండ్లకొండ సురేష్, కండ్లకోళ్ల రాజులను పట్టుపోగా, కండ్లకోల్ల సంతోస్ పారిపోయాడు. పట్టుకున్న వారి వద్ద 4 సెల్ ఫోన్లు, రూ 3,750 నగదు, 5 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని, ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు యుగంధర్, నాగరాజు, వీరన్న, సురేష్, సాయికుమార్‌లు చాకచ క్యంగా వ్యవహరించారని ఎస్సై పేర్కొన్నారు.

బాధితుల నిరసన



జనగామ రూరల్: పట్టణంలో గాడిపెల్లి సుధీర్‌కు మార్ అక్రమంగా ఫైనాన్స్ నిర్వహిస్తూ పేదల అవ సరాలను, బలహీనతలను ఆసరా చేసుకుని అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ డబ్బులు చెల్లించిన తర్వాత కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, వెం టనే అతనిపై చర్య తీసుకోవాలని బాధితులు కోరారు. గురువారం ఫైనాన్స్ వేదింపులు భరించ లేక బాధితులు ప్లకార్డులతో నెహ్రూపార్కు వద్ద నిర సన తెలిపారు. నిరసనకు సీపీఎం నాయకుడు విజేందర్ మద్దుతు తెలిపి మాట్లాడారు. నాయకులు బొడ్డు కరుణాకర్ ,బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, శంకరయ్య, బాధితులు బోయిన సంతోష్, కంసాని వెంకటేష్, దండు వెంకటేష్, దండు కీర్తన, బోయిని పద్మ, పూర్ణ యశ్వంత్, రాజు, భాస్కర్ ,శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో జీపీ సిబ్బందికి తీవ్ర గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని కిష్ట గూడెంలో గ్రామ పంచాయతీ సిబ్బం ది బోయిని రాము లుకు గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. రాములు గ్రామంలోని 22కే.వీ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న స్తంభాన్ని విద్యుత్ పని నిమిత్తం ఎక్కగా షాక్ తగిలి చేతులు, కాళ్లు కాలిపోయాయి. వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



తీవ్రంగా గాయపడిన రాములు